బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు
- నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉంది
- నీటి ఎద్దడి తలెత్తకుండా 9 రిజర్వ్ ట్యాంకులు నిర్మించాం
- 60వేల మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందజేశాం
- బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం హాజరైన కూకట్‌పల్లి నేతలు




బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పాల్గొన్న కార్యకర్తలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం బుధవారం ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ సమావేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కూకట్‌పల్లిలో పుట్టి పెరిగిన తనకు ఇక్కడి సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఒకప్పుడు మంచినీరు లేక మహిళలు ఎంతో ఇబ్బందులు పడేవారని అన్నారు.

అపర భగీరథుడు సీఎం కేసీఆర్...

దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఏ నాడు నీటి కష్టాలు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటింటికి నీరు అందజేసి అపర భగీరథుడిగా మారారని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో భవిష్యత్‌లో నీటి కష్టాలు రాకుండా 9 రిజర్వ్ ట్యాంక్‌లు నిర్మించామన్నారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

సంక్షేమ పథకాలు ఇస్తూ ముందుకెళ్తున్నాం..

నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అందజేశామన్నారు. అదే విధంగా 60వేల మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేశామని తెలిపారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు తప్పకుండా మరో విడతలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వస్తాయన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళ్తోందన్నారు.

ఇతర రాష్ట్రాల్లో 24గంటల విద్యుత్ ఇస్తున్నారా?

కాంగ్రెస్, బీజేపీకి ప్రజల యోగక్షేమాలు అవసరం లేదన్నారు. వారు పాలించే రాష్ట్రాంలో 24గంటల విద్యుత్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అదే విధంగా ఎక్కడైనా రూ.4వేలు పింఛన్ అందజేస్తున్నారా అని ప్రశ్నించారు. ఎన్నో దశాబ్దాలుగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేయలేని ఎన్నో పనులు కేవలం పదేళ్లలో చేసి చూపించామన్నారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమ పేర్కొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో జోరుగా ప్రచారం



ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అధ్వర్యంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణారావును గెలిపించాలని కరపత్రాలను పంచుతున్నారు. రోజువారీగా అయా ప్రాంతాలలో పాదయాత్ర చేస్తూ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరిని పలకరిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు, ఇర్ఫాన్, మీకల హరినాథ్, సయ్యద్ ఏజాజ్, కనకరాజు యాదవ్, ఐలేష్, బుర్రి యాదగిరి, లలితా, కోటి మీర్ అశోక్, వాసుయాదవ్ పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు



కూకట్‌పల్లి: క్యాంపు కార్యాలయంలో బుధవారం బాలానగర్, శ్రీశ్రీనగర్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ బీర్ల మురళీకృష్ణ యాదవ్‌తో పాటు మరో 50 మంది బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కృష్ణారావు కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్‌ఎస్‌లో చేరామని తెలిపారు.

అభినందనలు



బాలానగర్: విద్యార్థులు కొత్త ఆలోచనలు, మహిళల అనేక సమస్యలకు నేటి తరం విద్యార్థులు పరిష్కారం చూపడం ఎంతో గర్వంగా ఉందని జేఎన్‌టీయూ వీసీ కట్టా నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మెకానికల్ బ్రాంచ్ విద్యార్థి మార్తా నితీష్‌కుమార్, అక్షిశర్మ ఐఐటి కాలేజీ విద్యార్థి రఘుకు వచ్చిన ఆలోచనకు ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్ వారు రూ.7లక్షల గ్రాంట్ విడుదల చేశారు. పెల్విక్ సమస్యతో బాధపడుతున్న మెనోపాజ్ మహిళలకు వినూత్న పరికరాన్ని కనుగొన్నారు. ఈ సందర్భంగా వీసీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన పరికరంతో డెమో చూపించారు.

ఫిరోజ్‌గూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేశ్, సత్యం శ్రీరంగం



హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేశ్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేశ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంతో కలిసి బాలానగర్‌లోని ఫిరోజ్‌గూడలో 1500 మంది కార్యకర్తలతో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రలో ఆయన ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పరిపాలనను ప్రజలు పూర్తిగా గమనించారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధించి తెలంగాణ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఫూల్‌బాగ్ కాలనీ ప్రజల నుంచి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్రలో టిఫిన్ సెంటర్‌కు వెళ్లి దోశలు వేశారు.

అల్లాపూర్ డివిజన్ ముఖ్యనేతలతో సమావేశం

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేశ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

మాధవరం కాంతరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు బీజేపీకి గుడ్ బై


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ టికెట్‌ను బీజేపీకి కాకుండా జనసేనకు కేటాయిస్తున్నట్లుగా వివిధ వార్తా పత్రికల్లో, చానల్లో వార్తలు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని బీజేపీ రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ పదాధికారులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ పదవికి మాధవరం కాంతారావు రాజీనామా చేసినట్లు తెలిపారు.

- ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కూకట్‌పల్లి అసెంబ్లీ టికెట్ విషయంలో ఎటువంటి స్పష్టత రాకపోవడంతో, పార్టీ శ్రేణులందరూ ఆందోళనలో ఉన్నామన్నారు. గత అసెంబ్లీ, జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఎంతో మంది నాయకులను పార్టీలో చేర్చుకుని బీజేపీని పటిష్ఠంగా తయారు చేశానన్నారు. రానున్న ఎన్నికల్లో బలంగా ఉన్న బీజేపీకి కాకుండా క్షేత్ర స్థాయిలో బలం లేని జనసేనకి టికెట్ కేటాయిస్తే ఎలా అని ప్రశ్నించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బీజేపీ అన్ని స్థాయిల పదాధికారులు వారి పదవులకు రాజీనామా చేసినట్లు తెలిపారు.

నేడు బీఆర్‌ఎస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం ఉదయం 10గంటలకు కేపీహెచ్‌బీ కాలనీ హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు. బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగనుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, అభిమానులు విజయవంతం చేయాలని డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు.

జేఎన్‌టీయూలో ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలి


కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.విజయకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి నాయకులు

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థులకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తగిన నైపుణ్యాల కోసం శిక్షణ ఇచ్చేందుకు సెమినార్‌లను నిర్వహించి, తరగతి గదులను డిజిటలైజేషన్‌కు అనుగుణంగా తయారు చేయాలని ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు శివకృష్ణ, రంజిత్, రాహుల్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు మెస్ బిల్లులను తగ్గించటం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. వసతి గృహాల్లో గతంలో మేము చేసిన ఉద్యమం వల్ల మంచాలను తెప్పించటం, రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయటానికి స్వాగతిస్తున్నామన్నారు. అదే విధంగా విద్యార్థులను నైపుణ్యవంతులను చేసేవిధంగా ఆయా కోర్సుల్లో ప్రావీణ్యం ఉన్న వారిని తీసుకువచ్చి సెమినార్లను నిర్వహించి, తగు శిక్షణ ఇవ్వాలని, పరిశ్రమల సందర్శనకు తీసుకువెళ్లాలని, తరగతి గదులను డిజిటలైజేషన్ పనికి అనుగుణంగా, ప్రొజెక్టర్ ఏర్పాటు చేసి, తరగతి గదుల్లో చదువుకునే వాతావరణం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి కోర్సులో కొన్ని ప్రముఖమైన సబ్జెక్టులను, సీనియర్ అధ్యాపకులచే బోధించాలని, స్టూడెంట్ యాక్టివిటి సెంటర్‌ని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పవన్, చందు, రంజిత్, వంశీ, శశి, ప్రీతమ్, సిహెంద్రి, దినేష్ సిద్ధార్థ, రాంకి అనీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా

కాంగ్రెస్ గూటికి ఉద్యమకారుడు సింగం శ్రీకాంత్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం శ్రీకాంత్ బుధవారం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఎన్నికల అనంతరం హైదర్‌నగర్ మెయిన్‌రోడ్డు వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ నూతన భవనాన్ని నిర్మిస్తామని మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సమక్షంలో వాగ్దానం చేశారని... బీఆర్‌ఎస్ పార్టీ కార్పొరేటర్ రెబల్ అభ్యర్థిగా ఉన్న తనతో విత్ డ్రా చేయించారని తెలిపారు. ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక కార్పొరేట్ ఆస్పత్రి వారు అభ్యంతరం చెబుతున్నారని కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు.

- గతంలో హైదర్‌నగర్ మెయిన్ రోడ్డులో పలువురికి యాక్సిడెంట్‌లు అయ్యాయని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదన్నారు. ప్రాణాలు కోల్పోయిన ఏడుమంది కుటుంబాలకు ఎమ్మెల్యే ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. భవిష్యత్‌లో ఎవరికైనా యాక్సిడెంట్ అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఒక కార్పొరేట్ ఆస్పత్రికి కొమ్ము కాయటం సబబు కాదన్నారు .ఉద్యమకారుల పట్ల అగౌరవంగా మాట్లాడుతున్నారని తెలిపారు.
- ఈ విషయాలన్ని గ్రహించిన తను పార్టీలో కొనసాగే పరిస్థితి లేదన్నారు. పార్టీకి రాజీనామా చేసి ప్రజా పక్షాన నిలబడే జగదీశ్వర్‌గౌడ్‌కి అండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తనతో పాటు రామ్ నరేష్‌నగర్‌కాలనీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, రాజిరెడ్డి, నర్సింగ్‌రావు, ఫసివుద్దీన్, సాదక్, ఎండీ ఫయాజ్, రాము, షకీల్, నాగార్జునరెడ్డి, అశోక్‌యాదవ్‌తో పాటు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.

శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

ఆల్విన్‌కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో జగదీశ్వర్‌గౌడ్ విజయం ఖాయమన్నారు. శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత, మణెమ్మ, రాజా, రూబెన్, నారాయణ, విజయకుమార్, రెహమాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వీడినంత మాత్రాన నష్టం లేదు

బీజేపీ సీనియర్ నాయకుడు ప్రేంకుమార్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బీజేపీని వీడటం పార్టీకి నష్టమేమి లేదని... కేడర్ లేని వ్యక్తి ఎక్కడ ఉన్న ఒక్కటేనని బీజేపీ సీనియర్ నాయకుడు ప్రేంకుమార్ అన్నారు. బుధవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతియాదవ్‌కు ఇప్పటి వరకు కేడర్‌ను ఏర్పాటు చేసుకోలేని వ్యక్తి పార్టీలో ఉంటే ఎంత పోతే ఎంత అని అన్నారు. బీజేపీలో ఏమి ఉద్ధరించని వ్యక్తి బీఆర్‌ఎస్‌లోకి వెళ్లి చేసేది ఎమి లేదని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు పప్పుపటేల్, సంతోష్‌గౌడ్, పద్మ, సత్యమూర్తి, శంకర్ పాల్గొన్నారు.

దళితబంధు కోసం తీసుకెళ్లి కండువా కప్పించారు...

బీజేపీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరిన జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షుడు జగదీష్ బుధవారం మళ్లీ బీజేపీ పార్టీలోకి రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ఆయనను ప్రశ్నించగా దళిత బంధు విషయంలో కేటీఆర్‌తో మాట్లాడటానికి రమ్మని తీసుకెళ్లి కండువా కప్పించ్చారని చెప్పారు. తనకు బీఆర్‌ఎస్‌లో చేరే ఉద్దేశమే లేదని జగదీష్ తెలిపారు. మాయమాటలు చెప్పి తనను బీఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పడంతో తాను వెంటనే బీజేపీ నాయకులను కలసి తన తప్పులేదని తిరుపతి యాదవ్ తప్పిదమే తనకు ఇలా జరిగిందని తెలిపారు.

అధిక ధరలకు విక్రయాలు


సూపర్‌మార్కెట్ ఇన్‌చార్జ్‌పై కేసు నమోదు

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓ సూపర్ మార్కెట్‌లో మోసాలకు పాల్పడుతున్న విషయం గుర్తించిన స్థానిక కాలనీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చియో సూపర్ మార్కెట్ ఇన్‌చార్జ్‌ని అదుపులోకి తీసుకుని మార్కెట్‌ను మూసి వేయించారు. కొంత కాలంగా మోర్ సూపర్ మార్కెట్‌లో ఎంఆర్‌పీ రేట్ల కంటే అదనంగా ఒక్కొక్క వస్తువుపై రూ. 45 వసూలు చేస్తున్న విషయం గుర్తించారు. ఈ విషయంపై ప్రజలు బుధవారం గుర్తించి పట్టుకున్నారు. తూనికలు, కొలతల శాఖ అధికారులు సూపర్ మార్కెట్‌పై కేసు నమోదు చేశారు.

పొరపాటు అంటున్న సిబ్బంది.


బిల్లులో ఎంఆర్‌పీ కంటే ధరలు అధికంగా రావడం నిజమేనని.. పొరపాటున వచ్చిందని సూపర్ మార్కెట్ సిబ్బంది చెబుతున్నారు. ప్రతి నెల ధరల హెచ్చు తగ్గులను సిస్టమ్‌లో మారుస్తూ ఉంటామని ఈ రోజు మార్చాల్సి ఉన్నప్పటి మార్చకపోవడం తమ తప్పిదమేనని సిబ్బంది చెప్పుకొచ్చారు.

బీఆర్‌ఎస్‌లో చేరేందుకు తరలిన గొట్టిముక్కల వెంగళరావు


తెలంగాణ భవన్‌కు తరలి వెళుతున్న గొట్టిముక్కల వెంగళరావుతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ గొట్టిముక్కల వెంగళరావు బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని చిత్తారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీగా తెలంగాణ భవన్‌కు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, గొట్టిముక్కల విశ్వతేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాంధీ కుమారుడు పృథ్వీ, కుమార్తె ప్రణీత

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2, షిరిడీహిల్స్ నగర్, చక్రధారి నగర్ కాలనీల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, కాశీనాథ్‌యాదవ్, రాజేష్ చంద్ర, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేద్దాం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ అల్లాపూర్ సొసైటీలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కుమారుడు పృథ్వీ, కుమార్తె ప్రణీతలతో కలిసి హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు బుధవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కారు గుర్తుకే ఓటేద్దాం... అరెకపూడి గాంధీని గెలిపించుకుందాం అని నినాదాలు చేశారు. ఈసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామన్నారు.



BandiRamesh
బండి రమేష్
కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి
రమేష్ అన్నకి జై కొట్టు
హస్తం గుర్తుకే మన ఓటు
పోలింగ్ తేదీ:
30-11-2023
Sponsored by
మీ
Dr.సత్యం శ్రీరంగం
కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంఛార్జ్, టీపీసీసీ అధికారక ప్రతినిధి